గమ్యం చేరని ప్రయాణం

- రక్తమోడుతున్న రహదారులు
- ప్రమాదాల నివారణ చర్యల్లో అధికారుల విఫలం
- 10నెలల్లో 8 మంది మృతి

ఉండి, భీమవరం రోడ్డులో రహదారులు రక్త మోడుతున్నాయి. అతివేగం, నిద్రమత్తు, నిర్ల క్ష్యపు డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలు నడ పటం ఇలాంటి కారణాలతో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ప్రమాదాలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. అయితే ప్రమాదాల నివారణకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. గత 10నెలల్లో జరిగిన రోడ్డు ప్రమా దాల్లో ఏడుగురు మృత్యువాత పడగా పదుల సంఖ్యలో గాయాలయ్యాయి.


జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడు(ఫైల్)


రోడ్డు ప్రమాదంలో ప్రాణాపాయంలో మహిళ(ఫైల్)

ఉండి: జాతీయ రహదారి 165పై ఉండి నుంచి భీమ వరం వరకు ప్రతిరోజు ఏదో ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. కొంతమంది ప్రాణా లు కోల్పోతుంటే మరికొంత మంది ప్రాణాలతో పోరాడుతూ ఆస్పత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు. మరికొంత మంది గాయాలతో ఇబ్బందులు పడు తున్నారు. రోడ్డు ప్రమాదం అంటే ఒక వ్యక్తి చనిపో వడం కాదు ఒక కుటుంబం రోడ్డున పడిపోవడం అని చాలాసార్లు వింటుంటాం. కానీ ఎన్నిసార్లు చెప్పినా, ఎవరు చెప్పినా ఉండి నియోజకవర్గంలో ఆకివీడు, ఉండి, కాళ్ళ మండలాల పరిధిలోని పలు గ్రామాల నుంచి భీమవరం వరకు జాతీయ రహదారిని పట్టిం చుకునే నాధుడే లేడు. అనేది నగ్నసత్యం. ఎన్నో ప్రమాదాలు జరిగితేనే గాని గతంలో రోడ్డు రిపేర్లు చేపట్టలేదు. అయితే ఇప్పుడు రోడ్డుపై వర్షపు నీరు నిలిచి జాతీయ రహదారి పలు ప్రమాదాలకు నిలయంగా మారిపోయింది.

వాహనదారుల తప్పంటారు గానీ రోడ్డు పరిస్థితి ఎందుకు ఆలోచించరు.

జాతీయ రహదారిపై ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే వాహనదారులలో ఎవరో ఒకరిది తప్పని ఫిర్యాదులు చేసుకుంటున్నారు. కానీ అక్కడ రోడ్డు పరిస్థితి ఏంటి అని మాత్రం ఎవ్వరూ పట్టించుకో వడం లేదు. గతంలో జరిగిన చాలా రోడ్డు ప్రమా దాలు రోడ్డు అధ్వాన్న పరిస్థితి వల్ల జరిగినవే. అలాగే గతంలో ఎన్నార్పీ అగ్రహారం గ్రామ పరి ధిలో ప్రభుత్వ పెట్రోల్ బంక్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ తీవ్ర గాయాలతో ఇప్పటికీ చికిత్స పొందుతూనే ఉన్నారు. అయితే దీనిలో ఆర్టీసి బస్సు డ్రైవర్ పాత్ర ఎంత ఉందో దాని తోపాటు రోడ్డు మార్జిన్ ప్రక్కనే ఉన్న గుంటలో నీరు నిలవ ఉండటం వల్ల కూడా ప్రమాదం జరిగిందని పలువురు అభిప్రాయపడ్డారు.అలాగే ఈ నెల 24వ తేదీ రాత్రి ఉండిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో


ఉండిలో వర్షం నీరు నిలవడంతో ఒకేవైపు ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న వాహనదారులు

ఆటో డ్రైవర్, ద్విచక్రవాహనదారులలో ఎవరిది తప్పో తెలియదు గాని అక్కడే రోడ్డు సగంవరకం వర్షపునీరు నిలిచి వుండటం ద్వారా వాహనాలు ఒకే వైపుగా ఎదురెదురుగా ప్రయాణం చేస్తున్నాయి. రోడ్డు కుడి, ఎడమల ప్రయాణించాల్సిన వాహనాలు వర్ష పునీరు రోడ్డుపై నిలిచి ఉండటం వలన ఒకే వైపుగా ప్రయాణించడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతు న్నాయి. రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నా రోడ్డు దుస్థితిపై ఆరా తీసేందుకు అధికా రులు కనీసం ఒక్కసారైనా క్షేత్రస్థాయికి రాకపోవడం గమనార్హం. అసలు జాతీయ రహదారి అధికారులు ఉన్నారా లేదా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎందుకంటే జాతీయరహదారికి సంబంధించి ఏఒక్క అధికారి ఎప్పుడు రోడ్డు పరిశీలనకు రానే రారంటూ వాహనదారులు వాపోతున్నారు.రోడ్డు నిర్మాణం, రిపేర్లు జరుగుతున్న సమయంలో కాం ట్రాక్టర్ గానీ లేదా ఎవరో అవుట్‌సోర్సింగ్ ఉద్యో గులు గానీ పని ప్రదేశంలో ఉంటారు గానీ అధికారు లైతే కంటికి కూడా కనిపించరని వాహనదారులు వాపోతున్నారు.

ప్రాణంపోతుంటే ఎవరిది భాధ్యత?

జాతీయ రహదారి, రాష్ట్రీయ రహదారి ఇలా ఏబేధము లేకుండా అన్ని రహదారులు అధ్వాన్నం గా తయారైయ్యాయి. ఈ రోడ్లపై ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతుంటే వాహనదారులదే తప్పని అం టున్నారు గానీ రోడ్డును అధ్వాన్నంగా విడిచిపెట్టిన అధికారులను ఎందుకు భాధ్యులను చేయకూడదని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డుపై నీరు నిలి చిపోతే ఎవరిది భాధ్యత అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలి

జాతీయ రహదారిపై నీరునిలిచి ఉంటే అనేక ప్రమాదాలకు రోడ్డు నిలయంగా మారిపోతుంది. జాతీయ రహదారిపై వాహనాలు వేగంగా దూసుకువస్తాయి. సరిచేసుకునే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. వేగంగా వచ్చే వాహనాలు నీటిగుంటల్లో పడితే ప్రమాదస్థాయి చాలా తీవ్రంగా ఉంటుంది. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోనే వారు లేరు. కనుక అధికా రులు పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలి.

గోగులమండ చినకృష్ణమూర్తి,
సర్పంచ్,వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ మేధావి విభాగం కన్వీనర్

ప్రమాదం జరిగితే ఎందుకు పరిశీలించరు?



జాతీయ రహదారి, రాష్ట్రీయ రహదారి ఏదైనా సరే రోడ్డు ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పో యినా, అవయవాలు కోల్పయినా ఆయా కుటుంబాలు, వారి జీవనం దుర్భరంగా మారిపోతుంది. జీవితాలు కోల్పోతుంటే ప్రమాదం జరిగిన చోట రోడ్డు పరిస్థితి ఏంటి అని ఎవ్వరూ ఎం దుకు పట్టించుకోరు?రోడ్డు దుస్థితి వల్ల చనిపోయిన వారి కుటుం బాలకు ఎవరు దిక్కు?

పీవీఆర్‌కే ఆంజనేయరాజు,
వైవెస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు,ఎంపీటీసీ,వాంద్రం

మట్టిని తొలగించాలి



జాతీయ రహదారి పొడవునా మార్జిన్‌లో మట్టి మేటలు వేసి ఉంది. వర్షాకాలం కావడంతో కురు స్తున్న వర్షాలకు మట్టి రోడ్డుపైకి వచ్చి ప్రమా దాలు చోటు చేసుకుంటున్నాయి. నిశ్చింతగా ప్రయాణిస్తూ అనేకమంది వాహనదారులు మట్టి వల్ల జారిపడిపోయి ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఆటో వం టి మూడు చక్రాల వాహనాలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొం టున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

శేషాద్రి శ్రీనివాస్,వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు

క్లుప్తంగా

శిశుగృహ కేంద్రం సందర్శన


విస్సాకోడేరులో సీసీ కేంద్రాన్ని సందర్శించిన జడ్జి ఎన్ జ్యోతి

పాలకోడేరు: భీమవరం మండల న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు శుక్రవారం పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామంలో ఉన్న శిశుగృహ కేంద్రాన్ని 2వ అదనపు జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ ఎస్.జ్యోతి సంద ర్శించారు. శిశుగృహలో ఉన్న ఇద్దరు చిన్నారుల బాగోగుల కోసం తీసుకుంటున్న చర్యల గురిం చి డీసీపీఓ పీఓఐసీ మమతను అడిగి తెలు సుకున్నారు. దత్తత పత్రాలను, రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాదులు పి అంబేద్కర్, కె.జ్యోతి, ఎం .బి.భవాని తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభివృద్ధికి కృషి చేయాలి


వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజును కలిసిన ఉమాశంకర్

వీరవాసరం: వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజును శుక్రవారం భీమ వరం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర వైఎస్సార్ సీపీ బూత్ కమిటీ విభాగం ప్రధాన కార్యదర్శి యరకరాజు ఉమాశంకరరాజు మర్యాదపూర్వకం గా కలిశారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీవీఎల్ నరసింహరాజు, నాగరాజు అరవింద్ వర్మ, కర్రి రవికుమార్, వైఎస్సార్ సీపీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా దసరా శోభాయాత్ర

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలో దసరా పద్యాలతో విజయీ భవ యాత్ర శోభాయమా నంగా సాగింది. భీమవరం వీరమ్మ పార్క్ సెం టర్‌లోని భోగలింగేశ్వర స్వామి ఆలయం నుం చి శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో దసరా విజ యీభవ శోభాయాత్ర నిర్వహించారు. విశ్వ హిందూ పరిషత్ సభ్యులు రావూరి అనంత్ మాట్లాడారు. నిర్వాహకులు చెరుకువాడ రంగ సాయి మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల వారికి విజయం చేకూరాలని దసరా విజయి భవ శోభాయాత్ర అన్ని దేవాలయాల నుంచి నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో కే భాగ్యలక్ష్మి, సీహెచ్ నాగమణి, ఎస్ దమయంతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిలకమర్తి జయంతి వేడుకలు


మాట్లాడుతున్న పాకా వెంకట సత్యనారాయణ

వీరవాసరం: మండలంలోని వీరవాసరం కళా పరిషత్ ఆధ్వర్యంలో జాతీయకవి, కళా ప్రపూ ర్ణ,స్వాతంత్ర సమరయోధుడు చిలకమర్తి 158వజయంతి వేడుకలు శుక్రవారం వీరవా సరం కళాపరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా చిలకమర్తి నరసిం హం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు పాకా వెంకటసత్యనారాయణ మాట్లాడుతూ బహునాటక కర్తగా, సంఘసం స్కర్తగా, భారతదేశానికి ఘనకీర్తిని తెచ్చిన చిల కమర్తి లక్ష్మి నరసింహం సేవలు మరువలేనివ న్నారు. అనంతరం 100మంది పేదలకు గుం డా రామకృష్ణ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీఎస్పీ బోనుఅప్పాజీ, సీఐ సన్యాసిరావు, బి.లక్ష్మి కల్యాణి, కురెళ్ల నరసింహరావు, పాలా ఆంజనే యులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు పండగ సెలవులు ఇవ్వాలి

నరసాపురం: ఆర్టీసీ కాంట్రాక్ట్, అవుట్ సోర్సిం గ్ కార్మికులకు కనీస వేతనాలతో పాటుగా పం డుగ సెలవులు ఇవ్వాలని కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.తులసీరావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మీరా భవనంలో ఆర్టీసీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమావేశం సీఐ టీయూ జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తులసీరావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సం స్థగా చెప్పుకుంటున్న ఆర్టీసీలో అనేక ఏళ్లగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికు లను పర్మినెంట్ చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశం లో ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షుడు నలబాల శ్రీనివాసుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉండి: ఉండి 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆర్‌డీఎ స్‌ఎస్ పనులు, వార్షిక మరమ్మతుల నిమిత్తం 27వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ ఎన్ వెంకటేశ్వ రరావు ఓ ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా ఉండి, ఎన్నార్పీ అగ్రహారం, పెదపుల్లేరు, చిన పుల్లేరు, కలిసిపూడి, చెరుకువాడ, మహదేవపట్నం, చిలుకూరు, వెలివర్రు గ్రామాల్లో గృహ వినియోగ దారులతో పాటు ఆక్వాచెరువులకు విద్యుత్ సరఫ రాకు అంతరాయం కలుగుతుంది. వినియోగ దారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

భీమవరం: ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రము పరి ధిలో సబ్ స్టేషన్ మరమ్మతుల నిమిత్తం, కేబుల్ కిట్స్ మార్పు కొరకు 27వ తేది శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంట వరకు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అంత రాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ.ఈ)ఎస్. వెంకటేశ్వరరావు తెలి పారు. చిన మసీద్, మావుళ్లమ్మ గుడి వీధి, సర్రాజు వారి స్ట్రీట్, తట వర్తి వారి స్ట్రీట్, రెస్ట్ హౌస్ రోడ్, వెంకయ్య నాయుడు వారి వీధి, గం గానమ్మ గుడి ఏరియా యానమదుర్రు కాలువ గట్టు, సండే మార్కెట్, భీమేశ్వర స్వామి రోడ్, బ్యాంక్ కాలనీ ఏరియా, టౌన్ హాల్ రోడ్డు, కురి సేటి వారి వీధి, గవర్నమెంట్ హాస్పటల్ రోడ్డు, తాలూకా ఆఫీస్ రోడ్డు, సుంకరపద్దయ్య వీధి, శం కర్ మఠం ఏరియాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరిం చాలని కోరారు.

సొసైటీ సమావేశం గందరగోళం

పెనుగొండ: ములపర్రు సొసైటీ సమావేశంలో గం దరగోళం నెలకొంది. శుక్రవారం ములపర్రు హిం దూ ముస్లిం వ్యవసాయ సహకార పరపతి సంఘ అధ్యక్షుడు గుత్తుల లోకేశ్వరరావు అధ్యక్షతన సమా వేశం నిర్వహించారు. సమావేశంలో బోణం శ్రీను, కేసరపల్లి రమేష్, పీతాని పండు, గుత్తుల రాం బాబు, కుర్తాకుల సుబ్రహ్మణ్యంలు నిధుల వినియో గంపై అనుమానాలు వ్యక్తం చేశారు. కర్వేపాకు చెట్టు తొలగించడానికి తప్పుడు బిల్లులు పెట్టడం తో పాటు, అధికంగా నిధులు డ్రా చేశారని ఆరోపిం చారు. రైతులకు అందించాల్సిన ధాన్యం సంచులు మాయం అయ్యాయన్నారు. దీనిపై విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.

మహిళలతోనే ఆరోగ్యవంతమైన సమాజం


ఆకివీడు: పెదకాపవరం పీహెచ్‌సీలో మందులు అందజేస్తున్న ఎంపీపీ కఠారి జయలక్ష్మి


కొణితివాడలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఆకివీడు: ఆరోగ్యవంతమైన సమాజం మహిళల తోనే సాధ్యమని ఎంపీపీ కఠారి జయలక్ష్మి చెప్పారు. మండలంలోని పెదకాపవరం గ్రామంలోని పీహెచ్ సీలో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంటిల్లే వైద్య శాల అన్న విధంగానే మహిళలు వం డే మంచి ఆహార పదార్థాలు తినడం ద్వారా ఆరోగ్యం లభిస్తుందన్నారు. వైద్యులు రమేష్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాల్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. వైద్యులు, సిబ్బంది గ్రామాల్లోకి వచ్చి వైద్యం అందిస్తున్నప్పుడు ప్రతి వ్యక్తి శిబిరానికి వచ్చి ఆరోగ్య పరిస్థితుల్ని తెలుసు కోవాలని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా మం దులు అందజేస్తుందన్నారు. గైనకాలజిస్టు మాధవి మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్‌ను ముందుగా గుర్తించవచ్చునన్నారు. దీనికి ముందు జాగ్రత్త చర్యలుగా వ్యాక్సిన్ కూడా అందుబాటులో ఉందని చెప్పారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైద్యురాలు గోవర్ధిని, ఉపసర్పంచ్ పాతపాటి శ్రీని వాసరాజు, కఠారి రామకృష్ణ(రాము), విశ్వనాథం, ముదునూరి నాగమణి, నంద్యాల చల్లారావు, గుడిసె శివరామ ప్రసాద్, వర్ధినేనీ ప్రసాద్, చింతా ఆదిశేషు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

కొణితివాడలో ప్రత్యేక వైద్య శిబిరం

వీరవాసరం: మహిళలు గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకో వాలని రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనా రాయణ తెలిపారు. మండలంలోని కొణితివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు ఉచిత వైద్య శిబిరాన్ని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నవ నీత్ పర్యవేక్షణలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి మహిళా ఆరోగ్య వంతంగా జీవితం గడపాలని కోరారు. క్యాన్సర్ స్క్రీనింగ్, గర్భిణుల, రక్తహీనత గల పిల్లలను, స్త్రీలను గుర్తించి వాళ్లకు తగు సూచనలు ఇచ్చి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నార న్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో పోష కాహారా విలువల గురించి వివరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా వైద్యాధికారిణి గీతా బాయి, ఎం పీపీ వీరవల్లి దుర్గా భవానీ, సర్పంచ్ బీశెట్టి లక్ష్మి, ఎంపీహెచ్ఓ ప్రభాకరరావు, యరకరాజు చినబాబు, యరకరాజు హరిబాబు, ఓయూ గోపాలకృష్ణరాజు, వీరవల్లి చంద్రశేఖర, వేంద్ర దివాకర్, వేగి మాధవరావు, కురెళ్ల నరసింహ రావు, వైద్య సిబ్బంది, ఆశ,అంగన్‌వాడీ కార్యకర్త లు పాల్గొన్నారు.

మహిళ ఆరోగ్యమే కుటుంబ సంక్షేమం


యండగండిలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నాగరాణి

ఉండి: మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబమం తా ఆరోగ్యంగా ఉన్నట్టేనని జిల్లా కలెక్టర్ సీహెచ్ నాగరాణి అన్నారు. శుక్రవారం మండలంలోని యండగండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యం లో స్వస్థనారీ,స్వశక్త పరివార్ అభియాన్ కార్యక్ర మంలో భాగంగా మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సందర్శిం చిన కలెక్టర్ మహిళలకు అందుతున్న వైద్య సేవ లను పరిశీలించారు. అలాగే పీహెచ్‌సీని పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. పీహెచ్‌సీ ద్వారా అందు తున్న వైద్య సేవలు, ఫ్రీ డెలివరీలు, రక్తహీనత, టీబీ పరీక్షలు వంటివి నిర్వహిస్తున్నదీ లేనిదీ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వస్థనారీ,స్వశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం ద్వారా ఉచితంగా అందిస్తున్న వైద్యసేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వైద్య శిబిరంలో రోగులను పరీక్షించి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. మహిళలు సమయానికి భోజనం చేయకపోవడం, అలాగే ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయడంతో అనారోగ్యం పాలవుతుంటార న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి గీతా బాయి, పీహెచ్‌సీ డాక్టర్లు డీ బెన్నీసామ్యూల్, ఐసీ కీర్తన, కే దివ్య, జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినుల సమానత్వం.. విద్య కోసం ఉద్యమిద్దాం



ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్ కన్వెన్షన్ సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

భీమవరం: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర గర్ల్ కన్వెన్షన్ భీమవరంలోని అంబేద్కర్ భవన్ నందు ప్రారంభమైంది. ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా సభ్యురాలు పల్లవి స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం పతాకానీ ఎగరవేశారు. ఈ సమావేశం ప్రారంభ ఉపన్యాసం మాజీ ఎస్ఎఫ్ఐ నాయకు రాలు ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి మాట్లా డుతూ దేశంలో, రాష్ట్రంలో అమ్మాయిల పై దాడులు, అత్యాచారాలు పెరిగాయని, నేటికీ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినా మహిళలకు రక్షణ లేదని అన్నారు. విద్యార్థులపై స్కూల్‌లు, కళాశాలలో లైంగిక వేధింపులు దాడులు నిరంతరం జరుగుతున్నాయని దీని మీద ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అఖిలభారత సహాయక కార్యదర్శి ఐషా గోష్, రాష్ట్ర అధ్యక్ష కార్య దర్శులు పి రామ్మోహన్, కె ప్రసన్నకుమార్, రాష్ట్ర గరల్స్ కన్వీనర్ సీహెచ్ పావని రాష్ట్ర గరల్స్ కమిటీ కో కన్వీనర్స్ పి పవిత్ర, జ్యోతి ,అమూల్య, నవిత వివిధ జిల్లాల విద్యార్థిని నాయకులు 200 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

మహనీయుల చరిత్రలను భావితరాలకు తెలియజేయాలి


భీమవరంలో చిలకమర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశంచౌక్): తెలుగునాట ఆధునిక భావ వికా సానికి పట్టుగొమ్మలుగా నిలిచిన మహామహులలో చిలకమర్తి లక్ష్మీనర్సింహం ఒకరని రచయిత కలిగో ట్ల గోపాలశర్మ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పులఖండం కోటేశ్వరరావు అన్నారు. భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో శుక్రవారం శ్రీవి జ్ఞానవేదిక ఆధ్వర్యంలో కవి, రచయిత, నాటకకర్త చిలకమర్తి జయంతి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ముందుగా చిలకమర్తి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రచనాశైలికి స్ఫూర్తిగా నిలిచిన చిలక మర్తి వంటి మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, ఎస్‌కె చాన్ భాషా, అరస వల్లి సుబ్రమణ్యం, భట్టిప్రోలు శ్రీనివాసరావు, విజ్జురోతి రాఘవులు, కొండ్రు శ్రీనివాస్, రాజ బాబు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ పరమేశ్వరి.. అఖిలాండేశ్వరి

దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొన సాగుతున్నాయి. ఐదోరోజైన శుక్రవారం అమ్మవారు వివిధ అలంకరణలో దర్శమివ్వ గా...భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

–సాక్షి నెట్‌వర్క్


అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు


గాంధీనగర్‌లో అమ్మవారికి బిందెలతో జలాభిషేకం చేస్తున్న మహిళలు


ధనలక్ష్మీదేవిగా మెంటేవారి తోటలోని బాలాత్రిపుర సుందరీ అమ్మవారు


ధనలక్ష్మి అలంకరణలో వాసవీమాత


స్థానిక వాసవీ మాత ఆలయంలో అమ్మవారిని రూ. 50 లక్షతో అలంకరించిన దృశ్యం


అన్నపూర్ణాదేవిగా పార్వతీదేవి దేవి


ఉండి: లలితత్రిపుర సుందరీదేవిగా పార్వతీదేవి


దనలక్ష్మీ అలంకరణలో గునుపూడి ఆదిలక్ష్మి అమ్మవారు


కాళ్ళకూరు గజలక్ష్మి అలంకరణలో అమ్మవారు


శ్రీమహాలక్ష్మీదేవి అలంకరణలో శ్రీమావుళ్లమ్మ

కొబ్బరి చెట్లు పేదలకు ఇవ్వాలి


మహాసభలో పాల్గొన్న నాయకులు

పెనుగొండ: ప్రభుత్వ పోరంబోకు, మురుగు, పంట కాల్వల గట్లు వెంబడి ఉన్న కొబ్బరి చెట్ల ఫల సాయం పేదలకు స్వాధీనం చేయాలని ఆంధ్రప్ర దేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాతిరెడ్డి జార్జ్ అన్నారు. శుక్రవారం పెనుగొండ గ్రామ పంచాయతీ వద్ద జరిగిన మహాసభలో మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు పనులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారి జీవనో పాధి కోసం ప్రభుత్వ భూముల్లో ఉన్న కొబ్బరి చెట్లను వారికి స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి షేక్ పాదుషా మూడేళ్ల కార్యక్రమాలు నివేదిక ప్రవేశపెట్టారు. ఈ సంద ర్భంగా మండల అధ్యక్షులుగా పూతినీడి పద్మ, ఉపాధ్యక్షుడిగా మామిడి శెట్టి ఏడుకొండలు, కార్య దర్శిగా కుడుపూడి ప్రసాదు, సహాయ కార్యదర్శిగా షేక్ పాదుషా, కమిటీ సభ్యులుగా కేవీవీ సత్యనారా యణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.